

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 30 జూన్ 2025 పేజీలు 8


# జిల్లా విద్యాశాఖ అవినీతి సామ్రాట్

## పార్ట్-2




- ప్రైవేటు బడుల వసూళ్లలో అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అవినీతి చేప
- వసూళ్లలో సింహభాగం ఉన్నతాధికారికి నజరానా
- నాకు నిబంధనలు పెట్టే నాధుడు ఎవరు అంటూ ధీమా
- ఓపెన్ స్కూల్ స్టడీ సర్కిల్ నిధుల్లో చేతివాటం
- 18 సంవత్సరాల ఓ సీనియర్ అసిస్టెంట్ ద్వారా ముడుపుల వసూళ్లు

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వానికి సంబంధించిన ఏ శాఖ అయినా ప్రభుత్వ నిబంధనలను తూచ తప్పకుండా పాటించి సేవలను అందించాలి. నిబంధనలు విస్మరిస్తే ఆ శాఖ ఉన్నతాధికారి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవచ్చు. అయితే చిత్తూరు జిల్లా విద్యాశాఖలో రోజు రోజుకి అవినీతి తాండవిస్తున్న ఆ శాఖకు సంబంధించిన ఓ ఉన్నత అధికారి ఏ మాత్రం వాటి గురించి కనీసం వాకాబు చేయకుండా తానేమి తక్కువ కాదంటూ తాను అందులో కొంత భాగాన్ని నొక్కుతున్నాను అనే విధంగా వ్యవహరిస్తున్నట్లు

మిగతా 2లో






# చెత్త వాహనాలకు నిబంధనలు లేవా ?

- నకిలీ పత్రాలతో షార్ అధికారులకే గాలం..
- దర్జాగా రోడ్డుపై రాకపోకలు
- అగ్రికల్చర్ వాహనాలతో షార్ కాంట్రాక్టర్ చెలామణి..

5 లో

## ఆక్వా వ్యర్థ జలాలతో ముప్పు

# గ్రామస్తుల ఆందోళన

**అనుమతులు జానెడు.. సాగు బారెడు..!!**

**వివాదాస్పదమవుతున్న ఆక్వా వ్యర్థజలాల విడుదల**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాదర్తివారి కండ్రిగ రెవెన్యూ పరిధిలో గతంలో కోర్టుకెక్కి వివాదాస్పదమైన ఆక్వా వ్యర్థ జలాల విడుదల మళ్లీ పునరావృతమవడంతో పిట్టువానిపల్లి గ్రామస్తులు తమకు ముప్పు తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అంశంపై గతంలో గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించిన రైతులకు ఆక్వా సాగు అనుమతులు ఉంటేనే సాగు చేయాలన్నా ఆదేశాలు ఉన్నాయి. దీంతో అనుమతులు జానెడు.. సాగు బారెడు.. అన్న చందాగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు నెలకొనడంపై పిట్టువానిపల్లి గ్రామస్తులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

అధికార, ఆర్థిక బలంతో కొందరు కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారన్నారు. గ్రామానికి సమీపంలో అనుమతులు లేకుండానే ఉప్పు నీటి చెరువు రొయ్యలు సాగు చేయడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నామన్నారు. అవినీతికి అలవాటుపడ్డ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని స్థానికులు వాపోతున్నారు. ఆక్వా చెరువుల్లో కెమికల్స్‌తో కూడిన కలుషిత నీటిని గ్రామానికి సమీపంలో పంట కాలువలకు వదిలేయడంతో ముప్పు

మిగతా 2లో



కాలువ ఏర్పాటు, వ్యర్థ జలాల విడుదలపై ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు




# ఘనంగా వాకర్స్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ మీట్

## సెప్టెంబర్ 28న పార్వతీపురంలో సదస్సు... సభ్యత్వం, కొత్త క్లబ్బుల ఏర్పాటుకు కృషి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వాకర్స్ ఇంటర్నేషనల్ 163వ కౌన్సిల్ మీట్ ఆదివారం తిరుపతిలో ఘనంగా జరిగింది. వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ప్రభావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. సభ్యత్వం నూతనంగా క్లబ్బుల ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. వాకర్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్, ఎలక్ట్ గవర్నర్స్ ఈ కార్యక్రమంలో హాజరై ప్రసంగించారు.




ఎలెక్ట్ గవర్నర్ డాక్టర్ పాతపాటి రవిరాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో కౌన్సిల్ మీట్ ను సెప్టెంబర్ నెల 28వ తేదీ ఆదివారం పార్వతీపురంలో నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. 163వ కౌన్సిల్ మీట్ పవిత్ర పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిలో జరగడం అభినందనీయమన్నారు. డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం వైజాగ్‌లో ఆల్వార్ దాస్ ఆధ్వర్యంలో పదిమంది సభ్యులతో ఏర్పడిన వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ నేడు అయిదు లక్షల మంది సభ్యులు కలిగి ఉన్నారన్నారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను పది లక్షలకు చేర్చి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. పాస్ట్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డాక్టర్ రామానందం మాట్లాడుతూ నూతనంగా ఎలక్టయినా గవర్నర్లకు విధివిధానాలను వివరించి ప్రతి మూడు నెలలకు ఒకసారి కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. డాక్టర్ శర్మ మాట్లాడుతూ సభ్యత్వ సంఖ్యను పెంచి క్లబ్బులను నూతనంగా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన ప్రముఖ వాకర్స్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, డాక్టర్ రవి రాజు, డాక్టర్ రమానందం, డాక్టర్ శర్మ, సీతా రామయ్య, కృష్ణకుమారి, సుబ్బారెడ్డి, నాగభూషణం, ఐజాక్, డాక్టర్ విజయలక్ష్మి,కోనేటి రవి రాజు, మాధవ నాయుడు, అమర్నాథ్, శ్రీ వినాయక సాగర వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివారెడ్డి, ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు, శరత్ కుమార్ రాజు, పేరూరు సుధాకర్ రెడ్డి, కృష్ణారావు,గోపి, చల్ల ముని కృష్ణయ్య,ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, రావు కృష్ణారావు, సుబ్రహ్మణ్యం రాజు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

## బంగారు నగలతో పాటు మోటార్ సైకిల్ స్వాధీనం

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్ గుడిబండ కు చెందిన 23 సంవత్సరాల కృష్ణప్ప రాజేష్‌ను తిరుపతి సిసిఎస్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. అతని వద్ద నుండి 1,50,000 విలువచేసే 11 గ్రాముల బంగారు నగలతో పాటు మోటారు బైకును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఆదివారం క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ శ్యాంసుందర్ నేతృత్వంలో మీడియాకు వివరాలను వెల్లడించారు.



కర్ణాటక రాష్ట్రం, చిక్బల్లాపూర్ గుడు బండకు చెందిన కృష్ణప్ప రాజేష్ చెడు అలవాట్లకు, వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలని ఆశతో చోరీలకు పాల్పడడం అలవాటు చేసుకున్నాడు. రాత్రి సమయాలలో తాళం వేసిన ఇళ్లను ఎంపిక చేసుకొని చోరీలకు పాల్పడుతుండేవాడు. ఇతనిపై చిత్తూరు, పీలేరు, చంద్రగిరి, తిరుమల టూ టౌన్, అలిపిరి, అన్నమయ్య జిల్లా మదనపల్లి టౌన్ మదనపల్లి రూరల్ పుంగనూరు ముదివేడు, కడప జిల్లా కోడూరు రాయచోటి వేలూరు తమిళనాడు తదితర ప్రాంతాలలో చోరీలకు పాల్పడినట్లు కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే పలుమార్లు జైలు శిక్ష బెయిల్ పై బయటకు వచ్చాడు. ఈ నేపథ్యంలో ఈనెల 9వ తేదీ ఫిర్యాదు దారుడు పరువు కుటుంబ సభ్యులతో కలిసి నెల్లూరులో ఉన్న దర్గాకు దర్శనం కోసం వెళ్లారు. మోటార్ సైకిల్ ను ఇంటి వరండాలో పెట్టి ఇంటికి తాళం వేసుకొని వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగ కృష్ణప్ప రాజేష్ ఇంటి తాళం పగలగొట్టి చోరీ చేసుకుని వరండాలో ఉన్న బైకును తీసుకెళ్లాడు. పదవ తేదీ ఉదయం 9 గంటలకు ఇంటికి వచ్చిన ఫరూక్ కు ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో చోరీ జరిగిందని గ్రహించి క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. డీఎస్పీ శ్యాంసుందర్ నేతృత్వంలో క్రైమ్ పోలీసులు ఈ కేసును చాలెంజ్ గా తీసుకొని ప్రత్యేక టీములుగా ఏర్పడి నిందితున్ని అనతి కాలంలోనే పట్టుకుని పూర్తిస్థాయిలో తమదైన శైలిలో విచారించడంతో అంతర్రాష్ట్ర దొంగగా తేలాడు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఈ ఏడాది మొదటి నుంచి జిల్లాలో జరుగుతున్న చోరీలపై ప్రత్యేక నిఘా పెట్టి నిందితులను పట్టుకోవాలని ఎస్పీ ఆదేశించారు. దీంతో సిసిఎస్ ఏ ఎస్ పి నాగభూషణరావు పర్యవేక్షణలో డీఎస్పీ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్లు చిన్న పెద్దయ్య, శివకుమార్ రెడ్డి, ప్రకాష్ కుమార్, ఎస్సై సుభాన్ నాయక్ క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ మునిరాజు, విశ్వనాథ్ కానిస్టేబుళ్లు మోహన్ హరిప్రసాద్ నిందితుర్ని పట్టుకోవడంలో విశేష ప్రతిభ కనపరచి అతని నుండి నగలు బైకును స్వాధీనం చేసుకున్నారు. విశేష ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి వారికి నగదు రివార్డులు ఇవ్వడం జరిగింది. ఈ మేరకు నిందితుడు కృష్ణప్ప రాజేష్‌ను రిమాండ్‌కు తరలించారు.

# జిల్లా విద్యాశాఖ అవినీతి సామ్రాట్ పార్ట్ -2

(మొదటిపేజీ తరువాయి)

ఉండడంతో ఇక ఈ కార్యాలయంలో అవినీతి పేట్రేగిపోతుందే గాని ఏమాత్రం తగ్గడం లేదు అని ఖచ్చితంగా తెలియ వస్తుంది. అలాగే జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అవినీతి గురించి రీజనల్ స్థాయి ఓ ఉన్నతాధికారికి తెలిసిన కూడా అక్కడ కూడా మేమేమి తక్కువ కాదని మేము కూడా అవినీతి సొమ్మును దోచుకోవడంలో దిట్ట అనే విధంగా ఉంటున్నారు. దీంతో నేటి దినపత్రిక సూర్యలో వస్తున్న వరుస కథనాలకు సంబంధిత విద్యా శాఖలో కొంతమంది సిబ్బంది నిజమేనని మార్పులు కచ్చితంగా రావాలని కోరుకుంటున్నారు. అయితే ఇదే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఓ అసిస్టెంట్ డైరెక్టర్ తన విధులను విడిచిపెట్టి మరొకరికి సంబంధించిన విధులను తన విధులుగా చేసుకొని ఆ అధికారిని ఏమాత్రమూ పట్టించుకోకుండా విచ్చలవిడిగా అవినీతి అరాచకాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఇతగాడికి ఉన్న విధులను సక్రమంగా చేయకపోవడమే కాకుండా ఇతరుల విధుల ద్వారా వచ్చే అక్రమ ఆదాయం కోసం ఎంతటికైనా తెగించే మనసుతో కలిగిన ఈ మహానుభావుడు జిల్లా విద్యాశాఖ కార్యాలయం చేస్తున్న ఆగడాలు అంతా ఇంతా కాదని అక్కడ విధులు నిర్వహిస్తున్న కొంత మంది కార్యాలయానికి వివిధ పనుల కోసం వస్తున్న ప్రైవేటు స్కూల్ సిబ్బంది కూడా చెప్పుకోవడం విశేషం. ఇతగాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల రెన్యువల్, నూతన లైసెన్సులు, ప్రైవేటు పాఠశాల పనితీరుపై తరచూ ప్రభుత్వ నిబంధనలతో వారిని భయపడిస్తూ ఒక్కొక్క ప్రైవేటు పాఠశాలల నుండి పదివేల నుండి 50 వేల రూపాయల వరకు అనధికారకంగా వసూలు చేస్తూ అందులో కొంత భాగాన్ని లాంగ్ స్టాండింగ్‌గా ఉన్న ఓ సీనియర్ అసిస్టెంట్ ద్వారా జిల్లా ఉన్నతాధికారికి రాత్రి వేళల్లో ఇండ్ల వద్దకు వెళ్లి ఇస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఈ అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారి సొంత జిల్లా ఇది కాకపోయినా ఈ జిల్లాలో ఉన్న కొంతమందిని ఎంఈఓ, ఉపాధ్యాయ సంఘం నాయకుల లను తన చెప్పుడు చేతుల్లో ఉంచుకొని వారి ద్వారా నిరంతర ప్రక్రియలాగా అక్రమాలకు పాల్పడుతున్నాడు. అలాగే ఓపెన్ స్కూల్ స్టడీ సర్కల్లో కూడా ఒక్కొక్క స్టడీ సర్కిల్ నుండి 30 వేల రూపాయల నుండి రూ.60వేలు వరకు వసూళ్లు చేసుకుంటూ ఆ పరీక్షలను పకడ్బందీగా కాకుండా ఒకటవ తరగతి పరీక్ష లా నిర్వహిస్తున్నట్లు కూడా తెలియ వచ్చింది. అతగాడికి కొంత అధికంగా ఇస్తే రాసే విద్యార్థికి బదులు అవసరమైతే ఇతర వ్యక్తుల ద్వారా పరీక్షలను రాయించే ఘనుడు ఆ అధికారి. ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లా వ్యాప్తంగా స్టడీ సర్కిల్ ద్వారా సంవత్సరంలో 30 రోజులు పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యకు శిక్షణను ఇవ్వాలి ఆలా శిక్షణ ఇచ్చే వారికి ఫస్ట్ కోఆర్డినేటర్‌కు ప్రభుత్వ నుండి అందే నిధులతో బోధించే ఉపాధ్యాయులకు ఇవ్వవలసి ఉంది. అయితే జిల్లాలో పేరు కు మాత్రమే స్టడీ సర్కిల్ ఉన్నట్లు తెలుస్తోంది. విద్యాశాఖ లెక్క ప్రకారం ప్రభుత్వానికి సంబంధించి 66 ప్రైవేట్‌కు సంబంధించి 20 స్టడీ సర్కిల్ నడుస్తోందని చెబుతున్నారు. అయితే నేటి దినపత్రిక సూర్య పరిశీలించిన దానిలో ఇన్ని స్టడీ సర్కిలలో క్లాసులు జరుగుతున్నట్లు కనిపించలేదు. కేవలం పేరుకు మాత్రమే ఇన్స్టిట్యూట్ లో ఏర్పాటు చేసి ప్రభుత్వ సొమ్మును అప్పానంగా దోచుకుంటున్నారు అని అందులో ఈ అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారి దిట్ట అని ఆరోపణలు ఉన్నాయి. ఇతనికి తోడుగా తరిమి కొట్టిన ఎక్కడికి వెళ్లకుండా ఒకే చోట 18 సంవత్సరాల పాటు కొనసాగుతున్న ఓ సీనియర్ అసిస్టెంట్ లోకల్ గా ఉంటూ ఇతర జిల్లా నుంచి వచ్చిన ఇతనికి అన్ని తానే వ్యవహరిస్తూ ఉండడంతో వీరికి ఇదే కార్యంలో ఉన్నతాధికారి అండదండలు పుష్కలంగా ఉండడంతో వీరీ ఆటలు అంతా ఇంతా కాదని రూమర్లు చెక్కర్లు కొడుతున్నాయి. అలాగే వీరికి రీజనల్ స్థాయిలో ఉన్న మరో ఓ ఉన్నతాధికారి పరోక్ష అండదండలు కూడా ఉండడంతో ఈ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మీరు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది అనడంలో అతిశయోక్తి లేదు అని తెలుస్తోంది. ఈ అసిస్టెంట్ డైరెక్టర్‌స్థాయి అధికారి గురించి చెప్పుకుంటూ పోతే పుంకాలు పుంకాలుగా రాయవలసి ఉండడంతో మరిన్ని కథనాలు మరో సంచికలో నేటిదినపత్రిక సూర్య పాత్రకులకు తెలియజేయనున్నది.

# ఆక్వా వ్యర్థ జలాలతో ముప్పు.. గ్రామస్తుల ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాదర్తివారి కండ్రిగ రెవెన్యూ పరిధిలో ఆక్వా సాగు చేపట్టిన ఓ రైతు తమ గ్రామానికి సమీపంలో కాలువలు తవ్వి కలుషితనీటిని మళ్లిస్తుండడంతో ఇబ్బందులు తప్పవని ఆందోళన వ్యక్తం చేశారు. పాదర్తివారి కండ్రిగ రెవెన్యూ పరిధిలో ఓ భూస్వామి సుమారు 15 ఎకరాల అనుమతులతో 45 ఎకరాల వరకు ఆక్వా సాగుతో కలుషిత నీటిని తమ గ్రామం వైపు కాలువలు తీసి వదిలేస్తుండడాన్ని తప్పుబట్టారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఆక్వా సాగు చేపట్టిన సదరు రైతు వ్యర్ద జలాలను పాత పద్ధతిలో రొయ్యల వాగుకు వదిలితే అనుమతులు లేకుండా సాగు వివాదమై కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందన్న ఉద్దేశంతో తమ గ్రామం వైపు నీరు మళ్లించడం ఎంతవరకు సబబు అన్నారు. గ్రామానికి చుట్టుపక్కల కలుషిత వ్యర్ధ జలాలు వచ్చి చేరితే దోమల బెడద, తీవ్ర అనారోగ్యాలు భారీన పడే అవకాశం ఉందన్నారు. వర్షాకాలంలో మరింత ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని కూడా వాపోయారు. వెంటనే ఉన్నతాధికారులైనా స్పందించి తమ గ్రామానికి ఏర్పాటు చేసి కాలువలను తొలగించి, విడుదలవుతున్న ఆక్వా వ్యర్థ జలాలను నిలువరించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



Service Type : NEW-BRACKISHWATER

All › Tirupati › Chittamur › Chittamuru

Showing 21 to 28 of 28 entries

| Application No | Applicant Name | Secretariat Code | Cultivation Area | Application Date | Status Updated | Status |
|---|---|---|---|---|---|---|
| AQNLBW00073865 | PARRI VIJAYA KUMAR | 10990064 | 5.28 | 2023-05-25 10:33:45 | 2023-10-28 14:10:44 | at DLC (Reopened by system) |
| AQNLBW00073800 | PARVATHAREDDY VENKATARAMANA REDDY | 10990064 | 3.91 | 2023-05-23 17:17:17 | 2024-09-04 13:45:29 | at DLC (Reopened by system) |
| AQNLBW00073688 | Pernati Prabhakar Reddy | 10990064 | 1.00 | 2023-05-20 13:22:32 | 2024-09-04 13:38:55 | at DLC (Reopened by system) |
| AQNLBW00073685 | CHILLAKURU MADHUSUDHANAMMA | 10990064 | 1.47 | 2023-05-20 12:45:04 | 2024-09-04 13:45:58 | at DLC (Reopened by system) |
| AQNLBW00073679 | PARVATHAREDDY VENKATAKRISHNA REDDY | 10990064 | 7.99 | 2023-05-20 11:56:40 | 2024-09-04 13:46:23 | at DLC (Reopened by system) |
| AQNLBW4096429 | KAMIREDDY CHANDRA REDDY | 10990064 | 4.50 | 2021-12-29 13:41:32 | 2022-01-10 18:34:57 | Approved |
| AQNLBW3021661 | Kamireddy Kasthuri Reddy | 10990064 | 4.50 | 2021-12-28 11:44:57 | 2022-01-10 18:27:53 | Approved |
| AQNLBW1058451 | Maramreddy Chiranjeevi Reddy | 10990064 | 8.00 | 2021-12-28 10:58:50 | 2022-01-10 18:27:06 | Approved |

Show 10 entries — Previous 1 2 3 Next

అనుమతులు లేకుండా ఆక్వా సాగు చేపడుతున్న భూ వివరాలు

# రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోగొట్టుకున్న వృద్ధురాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు ప్రాణాలు పోగొట్టుకున్న ఘటన స్థానికులను కలచివేసింది. పలమనేరు క్రిష్ణగిరి జాతీయ రహదారి సామగుట్టపల్లి క్రాస్ వద్ద కారు ఢీకొనడంతో సుమారు 75 సంవత్సరాల వయసు గల గౌరమ్మ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్టు స్థానికులు తెలిపారు. వృద్ధురాలిని ఢీకొన్న కారు ఆపకుండా దూసుకుపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు వెంటనే సమాచారాన్ని పోలీసులకు అందజేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ప్రాథమిక విచారణ చేపట్టి, శవ పరీక్షా నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిట్ట మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రమాదం చోటుచేసుకుందని, ఈ ప్రమాదంపై పూర్తి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని మృతురాలి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.



## ఘనంగా సన్నారెడ్డి జన్మదిన వేడుకలు

### వెల్లువెత్తిన శుభాకాంక్షలు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మండలంలోని యాకశిరిలో ఘనంగా నిర్వహిం చారు. వైఎస్ఆర్సిపి మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేశారు. వైయస్ఆర్సీపీ నేతలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో యాకసిరిలోని సన్నారెడ్డి నివాసానికి చేరుకుని భారీ కేక్ కట్ చేసి పంచిపెటి, పూలమాలలు, శాలువాలతో సన్మానించి, సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టంలో తోడు గా, పేదల పక్షపాతిగా, ప్రజా నాయకుడిగా, సేవకుడిగా పేరు సంపాదించుకున్న శ్రీనివాసు లు రెడ్డి పార్టీ కష్టకాలంలో ముందుండి నడిపి పార్టీకి ప్రాభవం తగ్గకుండా కాపాడి, 2024 ఎన్నికల ఎదురుగాలిలో సైతం చిట్టమూరు మండలంలో తిరుగులేని మెజార్టీ సాధించడంలో సక్సెస్ సాధించిన సన్నారెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ఆయురా రోగ్యాలతో ఉండాలని పలువురు ఆకాంక్షించారు. ఈశ్వరవాక సచివాలయ మాజీ కన్వీనర్ యల్లా చెంచు పుట్టబాబు, కస్తూరయ్య, భార్గవి రామ్, మనోహర్‌లతో పాటు పలువురు సన్నారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.



## మన్‌కీ బాత్‌లో శ్రీకాళహస్తి బీజేపీ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ్ నగర్ కాలనీ 109పోలింగ్ బూత్‌లో ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ మనసులో మాట 123వ ఎపిసోడ్‌ను బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా, పోలింగ్ బూత్ అధ్యక్షులు లత, అరుణ, జ్యోతి, ప్రియాంక, వార్డు సభ్యులు రాజా రమేష్, చంద్రశేఖర్, రేవతి తదితరులతో కలిసి వీక్షించారు.



## ఎస్వీ విద్యాదాన ట్రస్టుకు రూ.51లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** చెన్నైకు చెందిన టీవీఎస్ క్యాపిటల్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.51లక్షలు విరాళంగా అందించింది.ఈ విరాళం చెక్కును సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ శ్రీనివాసన్ శనివారం సాయంత్రం తిరుమలలోని టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరికి ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.



## ఈ భవనాలు పూర్తి చేయరా..?

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం పంచాయతీ గ్రామ సచివాలయ భవనం, రైతు సేవా కేంద్రం భవనాలు నిర్మాణాలు వైయస్సార్ పాలల్లో అర్ధాంతంగా ఆగిపోయింది. నిధులు ఇవ్వకపోవడంతో ఆ పనులు ఆగిపోయిందని స్థానికులు తెలిపారు. దీని వల్ల లక్షల రూపాయలు వృధా అవుతున్నాయి. ప్రభుత్వ స్పందించి ఈ భవనాలను వాడుకలోకి తీసుకు రావాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ భవనాలలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భవనాలను పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## తిరుమల టోల్ గేట్ వద్ద కారులో చెలరేగిన మంటలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఆదివారం సాయంత్రం తిరుమలలోని టోల్ గేట్ సమీపంలో ఒక కారు అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. అదృష్టవశాత్తూ, ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం లేదా గాయాలు సంభవించలేదు. బెంగళూరులోని ముళబాగిలుకు చెందిన సుదర్శన్ అనే భక్తుడు తన కారులో తిరుమల చేరుకున్నారు. అతను టోల్ గేట్ వద్దకు చేరుకునేసరికి, సాంకేతిక లోపం కారణంగా కారులో మంటలు చెలరేగినట్లు అనుమానిస్తున్నారు. భద్రతా సిబ్బంది మరియు అగ్నిమాపక శాఖ వెంటనే మంటలను అదుపులోకి తెచ్చింది. ఈ సంఘటనతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌కు తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



## ఎమ్మెల్యే బొజ్జల చొరవతో కరెంటు లైన్లు మార్పులు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం, కొణతనేరి పంచాయతీ గుర్రప్ప నాయుడు కండ్రిగ గ్రామంలో ఇంటి మీద కరెంటు తీగలు వేలాడుతున్నా గత ప్రభుత్వంలో పట్టించుకోకుండా కల్లుగీత కార్మికులు గడ్డివాము కూడా దగ్ధమవడంతో మండల రెవెన్యూ అధికారులకు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవని ఈ విషయాన్ని సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో వెంటనే ఏఈ బాలాజీ స్పందించి కరెంటు తీగలు మార్చడంతో చుట్టుపక్కల ఉన్నవారు ఊపిరి పీల్చుకొని ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారని తెలుగు దేశం నేత గాలి మురళి నాయుడు తెలిపారు.



## పురిటి బిడ్డలకు దుస్తులు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు వైజేపీ లైన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని పురిటి బిడ్డలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో వైస్ డిస్టిక్ గవర్నర్ ఎంజెఎఫ్ లైన్ ఆర్.వి రావు ప్రసూతి కేంద్రంలో దాతల సాయంతో పురిటి బిడ్డలకు బట్టలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం జరిగింది. కొండూరు ప్రభాకర్ రాజు, విజయమ్మల దాతృత్వంతో పురిటి బిడ్డలకు దుస్తులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం జరిగింది. వైస్ డిస్టిక్ గవర్నర్ ఎం.జె.ఎఫ్ లైన్ ఆర్.వి రావు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపీ, టౌన్ క్లబ్‌ల ఆధ్వర్యంలో విరివిగా సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు మరియు టౌన్ క్లబ్బుల కార్యదర్శులు, ఎం శ్రీనివాస్ యాదవ్, ఎం మురళి రాజు, ట్రెజరర్లు పి గోపీనాథ్ రెడ్డి, పి ప్రసాద్, పాస్ట్ జోన్ చైర్మన్లు లైన్ పి మురళి నాయుడు, వై గురునాథం, ఎస్.ఎల్.ఎన్ స్వామి, డి రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## లౌరిట్జ్ నుడ్సెన్ ఎలక్ట్రికల్ అండ్ ఆటోమేషన్ పోర్ట్‌ఫోలియో ప్రారంభం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** విద్యుత్, ఆటోమేషన్ రంగంలో అగ్రగామి అయిన లౌరిట్జ్ నుడ్సెన్ ఎలక్ట్రికల్ అండ్ ఆటోమేషన్, దేశంలోని కీలకమైన పారిశ్రామిక సమూహాలు, వృద్ధి కారిడార్లకు శక్తినిచ్చే లక్ష్యంతో తన అతిపెద్ద ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను ఆవిష్కరించింది. ఈ ప్రతిష్టాత్మక చొరవలో భాగంగా, బ్రాండ్ దేశవ్యాప్తంగా 30 పారిశ్రామిక నగరాల్లో పర్యటిస్తోంది. స్థానిక నాయకులు, వాటాదారులు, పర్యావరణ వ్యవస్థ భాగస్వాములతో కలిసి భారతదేశ తయారీ, మౌలిక సదుపాయాల కేంద్రాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడాన్ని వేగవంతం చేస్తుంది. తక్కువ వోల్టేజ్, పారిశ్రామిక ఆటోమేషన్, కొత్త శక్తి ప్రకృతి దృశ్యానికి పరిష్కారాలపై బలమైన దృష్టితో, లౌరిట్జ్ క్నుడ్సెన్ భారతదేశ పారిశ్రామిక వెన్నెముకలోకి లోతుగా చేరే సాంకేతికత ఆధారిత పరివర్తనను నడుపుతున్నారు. ఈ మైలురాయి ప్రచారం ప్రభుత్వ విక్సిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా సాంకేతికంగా అభివృద్ధి చెందిన, ఆర్థికంగా స్థితిస్థాపకంగా, శక్తి-స్మార్ట్ భారతదేశాన్ని నిర్మించడానికి కంపెనీ నిబద్ధతను నొక్కి చెబుతుంది. "లారిట్జ్ క్నుడ్సెన్లో, కస్టమర్లు సురక్షితంగా, వేగంగా, తెలివిగా పని చేయడానికి వీలు కల్పించే స్మార్ట్ టెక్నాలజీలను అందించడమే మా ఉద్దేశ్యం. ఈ ఉత్పత్తి ప్రదర్శన ద్వారా, భారతదేశం అంతటా ప్రతి ప్రాంతం యొక్క ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా, అనుకూలీకరించదగినదిగా, సంబంధితంగా ఆవిష్కరణలు అందుబాటులో ఉండాలి అనే మా నమ్మకాన్ని మేము బలోపేతం చేస్తున్నాము. రాయ్పూర్లోని రైస్ మిల్లును ఆటోమేట్ చేయడం, కోయంబత్తూర్లోని టెక్స్టైల్ మిల్లుకు శక్తిని అందించడం లేదా పూణేలోని ప్లాంట్ను ఆధునీకరించడం వంటివి అయినా, మా పోర్ట్‌ఫోలియో ప్రభావం కోసం రూపొందించబడింది" అని లారిట్జ్ క్నుడ్సెన్ ఎలక్ట్రికల్ అండ్ ఆటోమేషన్ సీవోవో నరేష్ కుమార్ అన్నారు.

## భూ సమస్యలపై జిల్లా సదస్సును విజయవంతం చేయండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** మైనింగ్ కబంధహస్తాల్లోని బంజరు భూములను పేదలకు పంచాలని తప్ప అడిగిన దళితులపై అక్రమ కేసుబనాయించడం దారుణమని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఏఐకెఎంఎస్ అధ్యక్షులు డిపి పోలయ్య ఆరోపించారు. ఆదివారం ఉదయం గూడూరులోని విశ్రాంత ఉద్యోగుల సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో డిపి పోలయ్య మాట్లాడుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యవర్గం ఆద్వర్యంలో ఈ నెల 30 వ తేదీన ఉమ్మడి జిల్లా భూ సదస్సును గూడూరులోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైదాపురం మండలంలోని ఊటుకూరు గ్రామ సర్వే నంబర్356, 359లో 400 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. సర్వే నంబర్ 356లో 215.65 ఎకరాలు మేత పోరంబోకు భూములను ఆ గ్రామంలోని భూస్వాములు పెత్తందారులు అక్రమంగా ఆక్రమణ చేసి ఒక్కొక్కరు 5 నుండి 10 ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నారన్నారు. భూ స్వాముల ఆక్రమణలోని భూముల పట్ల రెవెన్యూ యంత్రాంగం పట్టించు కోవడంలేదని ఆరోపించారు. 359 పీ2లో 50 ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదలు ఆక్రమించుకుని చెట్టు పుట్ట తొలగిస్తే మాత్రం రెవెన్యూ అధికారులకు ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు. మైనింగ్ యాజమాన్యాలతో రెవెన్యూ యంత్రాంగం పోలీస్‌లు కుమ్మక్కై దళితులు పేదలపై అక్రమ కేసులను పెట్టి భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా పేదలకు ప్రభుత్వ భూములను దక్క కుండా చేస్తున్నారన్నారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో జరిగిన జరుగుతున్న పోరాటాలు సంబంధించి అలాగే భూమి కోసం భుక్తి కోసం అనే విధంగా ఈనెల 30న గూడూరు లోని రిటైర్డ్ అధికారుల భవనంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా సదస్సుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు కూలీలు మహిళలు ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రమేష్, పిఓడబ్ల్యూ మహిళా నాయకురాలు మమత పాల్గొన్నారు.



# పచ్చదనం పారిశుధ్యమే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం

## - పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు మునిసిపల్ పరిధిలోని 8 వ వార్డులో గల కంపోస్ట్ యార్డ్ నందు రూ. 1.12 కోట్లతో ఏర్పాటు చేయనున్న లేగసీ వేస్ట్ ల్యాండ్ త్రు బయోరేమిడియేషన్ అండ్ బయో మీనింగ్ ప్లాంట్ (బయో రేమిడియేషన్, బయో మైనింగ్ ద్వారా వ్యర్థ భూముల పునరుద్దరణ ) ప్లాంట్ కు ఆదివారం ఆయన శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... పారిశుద్ధ్యంలో పలమనేరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో ఉత్పన్నమయ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాల్సిన అవసరముందన్నారు. దీంతో పాటు పారిశుధ్యాన్ని మెరుగు పరచుకునే కార్యక్రమాలు చేపడుతూనే పచ్చదనం పై దృష్టి సారించాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణానికి పెట్టింది పేరైన పలమనేరును పారిశుధ్య అంశంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు మనం కృషి చేద్దామని ఆయన కోరారు. అనంతరం కంపోస్ట్ యార్డ్ లోని వివిధ యూనిట్ లను ఆయన సందర్శించారు. తడి చెత్త - పొడి చెత్తల ద్వారా తయారయ్యే సేంద్రియ ఎరువు తయారీని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వి. రమణారెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో పాటు టిడిపి, జనసేన నాయకులు ఆర్వీ బాలాజీ, సుబ్రహ్మణ్యం గౌడ్, కుట్టి, గిరిబాబు, నాగరాజు, ఖాజా, క్రిష్ణ మూర్తి, కిరణ్, మదన్, శ్రీధర్, చాంద్ బాషా ఘంటా ఊరు వెంకటరమణ, జనసేన నాయకులు దిలీప్, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిక్కిరిసిన బోయకొండ

**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. ఆషాడ మాసం తొలి ఆదివారం కావడంతో కర్ణాటక ,తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు తరలిరావడంతో బోయకొండ భక్తజనసంద్రమైంది. కొండ దినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారిని దివ్యంగా సుందరంగా అలంకరించారు. అంతేకాకుండా ఆషాడ మాసం తొలి ఆదివారం కావడంతో ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఈ అలంకరణకు బెంగళూరుకు చెందిన గాయత్రి ఫ్లవర్ స్టాల్ కృష్ణ ఉభయ దారుడుగా వ్యవహరించారు. ఎక్కడ చూసినా కొండపై భక్తులు అధిక సంఖ్యలో కనిపించారు. అక్కడక్కడ భక్తులే యాత్రికులకు ఉచిత అన్న ప్రసాదం అందించారు. ఏకాంబరం అధికార సిబ్బంది అర్చకులు అధిక సంఖ్యలో వచ్చిన యాత్రికులకు సేవలు అందించారు.





# కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి.. తీసుకెళ్ళి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

## - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తులసినాథ్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కేంద్రంలో 11 సంవత్సరాల వికసిత భారతదేశపు సేవలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎస్ తులసినాథ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల వికసిత భారతదేశపు సేవ, సుపరిపాలన,పేదల సంక్షేమం, అణగారిన వర్గాలకు గౌరవం, రైతుల సంక్షేమానికి భరోసా, ఆయుష్మాన్ భారత్ ద్వారా అందరికీ ఆరోగ్య సంరక్షణ,ఇలా అన్ని రంగాల్లో భారత ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్లతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఆదివారం బిజెపి నేతలు కుప్పం నేతాజీ రోడ్‌లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎస్ తులసినాథ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణి చేస్తూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కుప్పం అధ్యక్షులు వడివేలు, నితీష్ కుమార్, కార్యదర్శి ఇంద్ర, శ్రీహరి, శ్రీధర్ ప్రభాకర్, ప్రతాప్ సింగ్, వసంత్ చల్ల కుట్టి అశోకు, సెందిల్ కుమార్ లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కొనసాగుతోంది

## - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరుప్రతినిధి మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి నిర్విరామంగా కొనసాగుతోందని కొనసాగుతోందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. ఆదివారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో తెదేపా పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రసంగించారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంస్థాగత కమిటీల ఏర్పాటు, పార్టీ కేడర్, ప్రజా సమస్యల పరిష్కారం, సభ్యత్వ నమోదు, కూటమి పార్టీల సమన్వయం అంశాలపై ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడారు. విస్తృత స్థాయి సమావేశంలో కేవలం కొద్ది మందికి మాత్రమే మాట్లాడే అవకాశం లభించగా అందులో.. తనకు స్థానం కల్పించిన పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.






# పండ్ల దుకాణంలో అగ్ని మంటలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక టమోటా మార్కెట్ యార్డ్‌లో ఆదివారం ఉదయం పండ్ల దుకాణంలో విద్యుత్ సర్క్యూట్ వలన ఏర్పడిన మంటల చెలరేకడంతో వెంటనే అప్రమత్తమైన మంది యజమాని వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. వారు వెంటనే వచ్చి మంటలను ఆర్పి వేయడం జరిగింది. మండి మండి యజమానులైన అక్బర్, మహమ్మద్, మియాజ్, మదీనా ఫ్రూట్స్‌లో పెద్దగా నష్టం వాటిల్ల లేదు. ప్రక్కనే ఉన్న మరో దుకాణానికి మంటలు వ్యాప్తి చెందకుండా అగ్నిమాపక అధికారులు మంటలను అదుపు చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు పాల్గొన్నారు.

# స్త్రీ, పురుష సమాన హక్కుల కోసం ఉద్యమించాలి



## -10 గంటల పని విధానం దుర్మార్గమైన చర్య
## -పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్ లక్ష్మి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పెట్టుబడిదారుల తరపున వకాల్తా పుచ్చుకొని కుటమి ప్రభుత్వ పని చేస్తున్నాదని ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా స్త్రీ, పురుషుల సమాన హక్కులు, సమానత్వం కోసం వర్గ చైతన్యంతో పురుషులతో కలిసి విప్లవ పోరాటాలతో ముందుకు సాగాలని పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్.లక్ష్మి పిలుపు నిచ్చారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో నారాయణపురంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న శ్రామిక మహిళల రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులలో భాగంగా ఆదివారం సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాలు అనే అంశంపై క్లాసు జరిగింది. ఈ క్లాస్ కి ఐఎఫ్టియు తిరుపతి జిల్లా అధ్యక్షురాలు జి భారతి,చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు విఆర్ జ్యోతిలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్.లక్ష్మి మాట్లాడుతూ సమాజంలో మహిళలపై లైంగిక వేధింపులు అధికమయ్యాయని వివరించారు. కుటుంబంలో కూడా గృహహింసలకు భారతీయ మహిళ గురవుతున్నారని అన్నారు. మహిళ బయట పని ప్రదేశాలలో కార్మికురాలుగా ఉన్నా ఉద్యోగస్తురాలయినా వేధింపులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచి పోషిస్తున్న మనువాద సిద్ధాంతపు వెలుగులో మహిళ మరింత అణచివేతకు,హింసలకు గురవుతున్నరని,మహిళలు రెండో తరగతి పౌరులుగానే సమాజం చూస్తున్నదని అన్నారు. ఒక పక్కన బయట పనిలో శ్రమ దోపిడీకి గురవుతున్న మహిళ మరోపక్క కుటుంబంలో కుటుంబ పనికి బలవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో కూటమి రాష్ట్ర ప్రభుత్వం కూడా మరో భారం పడవేస్తున్నదని 10 గంటల పని చేయాలని చట్టం చేస్తున్నదని ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం కొనసాగుతుంటే మన రాష్ట్రంలో 12 గంటల పని అమలు చేయడం పీడిత ప్రజలను ముఖ్యంగా మహిళలను మరింత శ్రమదోపిడికి గురి చేయడం కోసమేనని విమర్శించారు. పెట్టుబడిదారుల తరపున వకాల్తా పుచ్చుకొని కుటమి ప్రభుత్వ పని చేస్తున్నాదని ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా స్త్రీ, పురుషుల సమాన హక్కులు, సమానత్వం కోసం వర్గ చైతన్యంతో పురుషులతో కలిసి విప్లవ పోరాటాలతో ముందుకు సాగాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. ముగింపుగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రసాద్ మాట్లాడుతూ శ్రామిక మహిళా క్లాసులు మహిళలకు ఒక ఉత్తేజాన్ని కలిగించిందని చెప్పారు. మహిళలందరూ వారి పని ప్రదేశాలలో రక్షణ కోసం,లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా సమాన వేతనం కోసం ఉద్యమించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్లాసుల పర్యవేక్షణలో ఐ ఎఫ్ టి యు ఆల్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ, ఆర్ పి ఓ డబ్ల్యు నాయకులు రామ సుందరి, రాయపనేని హరికృష్ణ పర్యవేక్షించారు. రెండు రోజులు జరిగిన క్లాసులువిన్న మహిళలు ఈ క్లాసులలో తమ అభిప్రాయాలు చెబుతూ ఈ క్లాసులు వలన ఎంత దోపిడీ గురవుతున్నామో తమకు అర్థమైందని సమాజంలో ఒక చైతన్యవంతమైన పాత్ర నిర్వహించడం కోసం తమ వంతు కృషి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 8 జిల్లాల నుండి 70 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ క్లాసుల కార్యక్రమంలో శ్రామిక మహిళ నాయకురాలు ఆర్ స్వరాజ్యలక్ష్మి, ఆర్ సుజాత, జె గంగాదేవి,నాగరత్న, స్వర్ణ, మల్లేశ్వరి, స్వర్ణ, శుభావతి మల్లర్, రమణమ్మ,శశికళ,పద్మావతి, దాసరి కౌసల్య, రమణమ్మ, సరస్వతి తదితరులు నాయకత్వం వహించారు.



## ఇంజనీరింగ్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో ఇంజనీరింగ్ కార్మికులు ఆదివారంవినూత్న రీతిలో నిరసన తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రిలే దీక్ష 15వ రోజుకు చేరుకుంది ఇందులో భాగంగానే అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూకనీస వేతనం రూ.29 వేలుగా నిర్ణయించాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# చెత్త వాహనాలకు నిబంధనలు లేవా?

**- నకిలీ పత్రాలతో షార్ అధికారులకే గాలం..**
**- దర్జాగా రోడ్డుపై రాకపోకలు**
**- అగ్రికల్చర్ వాహనాలతో షార్ కాంట్రాక్టర్ చెలామణి..**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** వ్యవసాయం కోసం మాత్రమే ఉపయోగించవలసిన ట్రాక్టర్లు ను షార్ లోని ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి చేతి వాటం సతీష్ ధవన్ లోని పలు ప్రాంతాల్లో చక్కర్లు కొడుతున్నాయి. నిభందనలు పాటించకుండా అతను షార్ లోని ఓ ఉద్యోగినితో చేతులు కలిపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతు న్నాడు. సూళ్లూరుపేట పట్టణ ప్రాంతం లోని షార్ కాలనీల లోని డిఓఎస్ కాలనీ, డిఆర్డిఏ కాలనీ, కె ఆర్ పి కాలని మెయింటినెన్స్ కోసం ఓ కాంట్రాక్టు దక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ కాంట్రాక్టర్ ఏర్పాటులో చేయాల్సిన నిబంధనను పాటించకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి ఈ కాలనీ నుండి చెత్తను డంపింగ్ యార్డ్ కు నిత్యం తరలించాలి. అయితే ఈ చెత్తను తరలించడానికి ఫిట్నెస్ సక్రమంగా ఉండే వాహనాలను ఎంపిక చేసుకోవాలి. కానీ ఓచోట కాంట్రాక్టర్ చేత వాటం సరైన పత్రాలు లేని



వాహనాలను ఎంపిక చేసుకుని జేబుని నింపుకుంటున్నాడు..

**ప్రభుత్వ ఆదాయానికి గండి....**

కమర్షియల్ పనులు చేయుటకు కమర్షియల్ వాహనాలను ఏర్పాటు చేయాలి. తద్వారా ప్రభుత్వానికి అందవలసిన రోడ్ టాక్స్ ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తుంది. కానీ ఈ చోట కాంట్రాక్టర్ కూలి తన ప్రయోజనాల కోసం ఎలాంటి అనుమతులు లేని ట్రాక్టర్లు నడిపిస్తూ ఓవైపు తన నమ్మికున్న కాంట్రాక్టర్లను, అత్యంత భద్రత వలయాల మధ్య నడుస్తున్న శ్రీహరికోట ఉద్యోగస్తులను మోసం చేస్తున్నాడు.రోడ్డుపై తిరగాలంటే ఖచ్చితంగా కమర్షియల్ వాహనలై ఉండాలి. ఇక్కడ ఏర్పాటుచేసిన ట్రాక్టర్లు సరైన ఫిట్నెస్ ఉండవు. ఎలాంటి డాక్యుమెంట్లు ఉండవు. అన్ని అగ్రికల్చర్ వాహనాలే. మరికొన్ని అయితే కనీసం డ్రైవర్లకు లైసెన్సులు కూడా లేవు. అన్న అనుమానాలు ఉన్నాయి

**నిబంధనలు ఎక్కడ...**

సతీష్ స్పేస్ సెంటర్ నందు చేసే క్లీనింగ్ సెక్షన్ కు సంబంధించిన కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారు. సరైన పత్రాలు లేని వాహనాలు నడుపుతున్నారు. అన్నిటికి మించి ఈ కాలనీ నుండి చెత్తను డంపింగ్ యార్డ్ లకు తరలించడానికి కమర్షియల్ వాహనం ఏర్పాటు చేయకుండా అగ్రికల్చర్ వాహనాలను ఏర్పాటు చేశాడు.దీనికి తోడు ఇక్కడ పనిచేసే సూపర్వైజర్ ఇష్ట రాజ్యాంగ అరాచకాలకు పాల్పడుతున్నాడని పలువురు అంటున్నారు. ఇప్పటికే ఇతను చేస్తున్న అవినీతి భాగవత్వాలు ఒక్కోటిగా వెలుగులోకి వస్తున్నాయి. అయితే సంబంధించిన అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు తెలియడం లేదని పలువురు అంటున్నారు. ఇంకనైనా స్పందించాలని పలువురు కోరుకుంటున్నారు.

# సమాజం మంచి కోసమే సాహిత్యం

**పలమనేరు మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా సాహిత్యంలో సి.వేణు పాత్ర విస్మరించలేనిది. రాయలసీమ సాహిత్యంలో అద్భుతమైన కథకుడు సి వేణు తెలుగు సాహిత్యంలో అద్భుతమైన కవి, కథకుడు సి. వేణు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ మధురాంతకం నరేంద్ర రాయలసీమ సాహిత్యంలో అద్భుతమైన కవి కథకుడు సి వేణు అని ఆయన సాహిత్యం సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది అని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ మధురాంతకం నరేంద్ర అన్నారు. నవ్విన ధాన్యరాశి కథల ద్వారా, మల్లెలు తూర్పు ఎత్తిన వేళ కవిత్వం ద్వారా అద్భుతమైన సాహిత్యాన్ని తెలుగులోకానికి అందించిన గొప్ప రచయిత సి వేణు అని ఆయన అన్నారు. చిత్తూరు జిల్లా గుడిపాల మండలం మంది కృష్ణాపురం గ్రామంలో జన్మించిన సి వేణు ఉత్తమ సమాజ నిర్మాణం కోసం ఉత్తేజ కరమైన రచనలు చేశారని, నేటితరం ఆయన రచనలను చదవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పాలపిట్ట మాసపత్రిక వెలువరిం చిన సి వేణు ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు. సి వేణు సాహిత్య వ్యక్తిత్వం గురించి స్మారక ఉపన్యాస కార్యక్రమాన్ని మధురాం తకం నరేంద్ర నిర్వహించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛత ప్రచురణల పక్షాన సి భానుమూర్తి రెడ్డి, చిత్తూరు జిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు కట్టమంచి బాలకృష్ణారెడ్డి, ఆకాశవాణి రిటైర్డ్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ ఆకుల మల్లేశ్వర రావు, ప్రముఖ రచయిత్రి ఎంఆర్ అరుణకుమారి మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ఎరుకల జీవన గాథలను తొలిసారిగా వెలుగులోకి తీసుకువచ్చిన రచయిత పలమనేరు బాలాజీ అని, ప్రముఖ రచయిత అనువాదకులు వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్ వేణుగోపాల్ అన్నారు. మానవ సంబంధాల గురించి కథలు కవిత్వం ద్వారా సమాజానికి మంచి రచనలు పలమ నేరు బాలాజీ అందించారని ప్రముఖ రచయిత్రి వి.ప్రతిమ అన్నారు. తెలుగు ఆదివాసి సమాజంలో ఎరుకల జీవితాలను వెలుగులోనికి తీసు కొని వచ్చి, ఎరుకల జీవితంలోని ఉద్వేగాలను కథలుగా పలమనేరు బాలాజీ మలచారని ప్రముఖ రచయిత సుంకోజి దేవేంద్రాచారి చారి అన్నారు. పలమనేరు బాలాజీ ఎరుకల కథలు ఏకలవ్య కాలనీ, కవి త్వం లోపలేదో కదులుతున్నట్టు పుస్తకాలను సభకు ప్రముఖ రచయి తలు కవులు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు, ప్రముఖ రచ యితలు మంచికంటి, టి ఎస్ ఏ కృష్ణమూర్తి, కృష్ణ స్వామి రాజు, కవి తశ్రీ, ఎండపల్లి భారతి, పి. తులసి నాదం నాయుడు, జక్కన్న, తొండ వాని గోపీనాథ్, పేట యుగంధర్, మురిశెట్టి గోవిందు, మేఘనాధ రెడ్డి,సీఎన్ చంద్రశేఖర్, వంగాల సంపత్ రెడ్డి, గిరిధరమూర్తి ,యుగం ధర్, షేక్ హసీనా బేగం, పత్తిపాటి రమేష్ నాయుడు ,గండికోట



వారిజ, సిహెచ్ నాగార్జున శర్మ, చంద్రశేఖరయ్య, దోర్నా దుల సిద్ధార్థ, సంధ్యా శర్మ, ఎర్రయ్య, మల్లెల నాగరాజు, పివి ప్రసాద్, బ్రహ్మానంద్, నవ్యాంధ్ర రచయితల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు కరణం విమల, రెడ్ క్రాస్ అసోసియేషన్ నాయకులు ఎంఆర్ సహదేవ నాయుడు, రసజ్ఞుల సమాఖ్య శ్రీపురం సీతారామయ్య, ఎన్జీవో నాయకులు ఆనంద్ ,లక్ష్మీపతి , రైతు నాయకులు ఉమాపతి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల అభివృద్ధికి టిటిడి సహకారం

**కుప్పం, మేజర్‌న్యూస్ :** కుప్పం నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానాలు సహకరించడం పై టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారాం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 2, 3 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా నియోజకవర్గ పరిధిలో పలు దేవాలయాల అభివృద్ధికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి అవసరమయ్యే సొమ్ము 33 కోట్ల రూపాయలను టీటీడీ సమకూర్చనిందని, అయితే ఇందులో 25 శాతం ఆయా ఆలయాల తరపున స్థానికులు భరించవలసి ఉంటుందన్నారు. ఈ విషయమై శనివారం రోజు టీటీడీ పాలకమండలి తిరుపతి నందు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కుప్పం ప్రాంతంలో ఆలయాల అభివృద్ధికి ప్రజల తరపున 25 శాతం సొమ్ము సైతం టిటిడి మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని కమిటీ అధ్యక్షులు బి.ఆర్. నాయుడు, ఈవో శ్యామల రావు లను కోరినట్టు తెలిపారు. ఆయన విన్నపాన్ని ఆలకించిన టిటిడి అధికారులు సానుకూలంగా స్పందించడం ఆనందంగా ఉందని, కుప్పం ప్రజల తరఫునుండి కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నదాతల కళ సాకారమయ్యేనా ...?

**కుప్పం, మేజర్‌న్యూస్ :** కుప్పం నియోజకవర్గం అన్నదాతల కళ సహకారం అయ్యేది ఏనాడు అంటూ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల గోపి పత్రికా ముఖంగా ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పట్టణ పార్టీ అధ్యక్షులు నిజాం ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా చంద్రబాబు నాయుడు కుప్పంలో చేసిన అభివృద్ధి శూన్యం అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని తాము చేసుకున్నట్టు ప్రచారం చేసుకుంటున్నారని, టిడిపి హయాంలో కేవలం కార్పొరేట్ సంస్థలు మాత్రమే లాభపడ్డాయన్నారు. కుప్పం డిగ్రీ కళాశాలలతో పాటు నియోజకవర్గం లోని నాలుగు మండలాలలో కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు. నియోజకవర్గంలోని అన్నదాతలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడానికి




హంద్రీనీవా తీసుకువస్తామంటూ ప్రభుత్వాలు ప్రగల్భాలు పలుకుతు న్నాయి అన్నారు. ప్రభుత్వాలు మారిన అన్నదాతలకు సాగునీరు అందడం లేదని, కావున జూలై 2, 3 తేదీలలో కుప్పం పర్యటనకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హంద్రీనీవా పనులను పూర్తిచేసి, నియోజకవర్గ ప్రజలకు నీరు అందించడం పై ఖచ్చితమైన హామీని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డైట్ ప్రిన్సిపాల్‌గా వరలక్ష్మి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ ప్రిన్సిపాల్‌గా వరలక్ష్మి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. చిత్తూరు డీఈవో వి.వరలక్ష్మి, డైట్ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరిం చింది. మాట్లాడుతూ డైట్‌ను బలోపేతం చేయడానికి కృషి



చేస్తాను అన్నారు. అధ్యాపకులు ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తు టీచర్లను తయారు చేసే బాధ్యత మీ చేతిలో ఉంది. మీ బాధ్యతను మీరు సక్రమంగా నెరవేర్చండి అన్నారు. గతంలో పనిచేస్తుంది ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ మే 30న పదవి విరమణ చెందారు. అప్పటినుంచి డైట్ ప్రిన్సిపాల్ గా ఎవరికి అనుమతి ఇవ్వలేదు. ప్రస్తుతం డైట్ ప్రిన్సిపాల్ గా డీఈవో వర లక్ష్మి బాధితులు స్వీకరసిబ్బంది ఆమెను సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## స్లో డ్రైవింగ్ కాంపిటీషన్ ప్రారంభం

**- చిత్తూరు ట్రాఫిక్ సిఐ నిత్య బాబు...**

**చిత్తూరు (అర్బన్), మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా స్లో డ్రైవింగ్ కాంపిటీషన్‌ను చిత్తూరు ట్రాఫిక్ సిఐ నిత్య బాబు ముందస్తుగా తమ సిబ్బందితో ఆదివారం ఉదయం చిత్తూరు జిల్లా పోలీసు మైదానంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు సూచన మేరకు వాహన చోదకుల్లో ఓపిక సహనము పెంపొందే విధంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు అన్నారు.త్వరలో చిత్తూరు నగరంలోని విద్యార్థులు మహిళలు పురుషులతో పెద్ద స్థాయిలో ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు.

## గ్రామంలోని పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యం అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం



**కుప్పం, మేజర్‌న్యూస్:** రామకుప్పం మండల పరిధిలోని పిఎంకె తాండా గ్రామంలో లయన్స్ క్లబ్ కుప్పం మరియు పి ఈ ఎస్ మెడికల్ కాలేజీ హాస్పిటల్, కుప్పం వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ ఆరోగ్య శిబిరంలో ఉచితంగా బీపీ, షుగర్, ఎముకలు, స్త్రీ గర్భకోశ వ్యాధులు, కీళ్లు, గొంతు నొప్పి, చెవి,ముక్కు మొదలగు అన్ని వ్యాధులకు ఉచితంగా చూడటం, మందులను ఇవ్వడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరానికి 200 మందికి పైగా పరీక్షించుకొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్వైసర్ మహేష్ గ్రామ పెద్దలు మునిరాజ్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలోని పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యం అందించాలనే ఉదేశంతో ఈ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఇలాంటి కార్యక్రమం తరచుగా నిర్వహిస్తే బాగుంటుందని పేద ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ఎం.ఎస్ కృష్ణా నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షులు మునిరాజు నాయక్ పంచాయితీ అధ్యక్షులు, ధనపాల్ నాయక్, మురళి నాయక్,చంద్రబాబు నాయక్, కృష్ణా నాయక్, సుధాకర్ నాయక్, గజేంద్ర నాయక్ , కుమార్ నాయక్, అనిల్ నాయక్, లయన్స్ క్లబ్ సభ్యులు సెంథిల్ కుమార్, ప్రసాద్, చరణ్, డా. కృష్ణమూర్తి, ఏకాంబరం పాల్గొని జయప్రదం చేశారు.

## పానగల్ హెచ్ పి గ్యాస్ గోడౌన్ వద్ద పంట కాలువ పోరంబోకు భూమి కబ్జా !

**- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పానగల్ హెచ్ పి గ్యాస్ సిలిండర్లు గోడౌన్ దగ్గర ప్రభుత్వ కాలవ పోరంబోకు భూమి కబ్జాకు గురైంది. ఇంతవరకు ప్రజా ప్రతినిధులు. రెవెన్యూ అధికారులు. మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు అని శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు కోరుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణం పానగల్ హెచ్ పి గ్యాస్ గోడౌన్ వద్ద సుమారు 10 సెంట్లు ప్రభుత్వ కాలువ పోరంబోకు భూమి ప్రధాన రహదారి పక్కనే కబ్జాదారులు కబ్జా చేసి ఫెన్సింగ్ వేయడం జరిగింది. ఈ భూమి శ్రీకాళహస్తి ఆర్డిఓ ఆఫీస్ పక్కనే ఉంటుంది. ఈ భూమి విలువ 30 లక్షలు ఉంటుంది. కబ్జాదారులు కాలవను పూడ్చి వేసి ఫెన్సింగ్ వేయడం జరిగింది. ప్రజా ప్రతినిధులు. రెవెన్యూ అధికారులు. మున్సిపాలిటీ అధికారులు ఇంత వరకు పట్టించుకోవడం లేదు. పై అధికారులు వెంటనే స్పందించి కాలవ పోరంబోకు భూమిని కాపాడాలని శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు కోరుతున్నారు.




# మరణానికి కారణమయ్యే మత్తును తరిమేద్దాం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సమాజంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమించి, మానవాళిని సమూలంగా నిర్వీర్యం చేస్తూ మనుషుల మరణానికి కారణమవుతున్న మత్తును సమాజం నుండి తరిమేద్దాం రండి అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.ఎం. ఉమేష్ రావు పిలుపునిచ్చారు. డ్రగ్స్ వద్దు - జీవితం ముద్దు' అనే నినాదంతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నఏపీ ప్రభుత్వం యొక్క పిలుపును అందుకుని తెలుగు దేశం పార్టీ, బిసి విభాగం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జయరాంరావు వీధి లోని, పూసల వీధి కూడలిలో మాదక ద్రవ్యాల నిరోధకంపై ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. గత వైసిపి ప్రభుత్వంలో పెద్దలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉండి, అరాచక వాదులకు టానిక్ వలె ఉప యోగపడిన గంజాయి మహమ్మారిని సమాజంలో లేకుండా సమూ లంగా నాశనం చేయడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



ఆంధ్రప్రదేశ్ నుండి మాద కద్రవ్యాల ముప్పును నిర్మూలించడానికి, అందరికీ ఆరోగ్యకరమైన, సురక్షితమైన భవిష్య త్తును నిర్మించడానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఎన్డీయే కూటమి ప్రభు త్వం దృఢమైన చర్యలు చేపట్టి ఈగల్ అనే స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయడానికి చొరవ చూపడం జరిగింది. ఇది మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరాటంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని పేర్కొన్నారు. ఇందుకు ప్రజల భాగస్వామ్యం కూడా అంతే ముఖ్యమై నదని, మాదకద్రవ్యాలను నిర్మూలించడానికి, మన యువత శ్రేయస్సు భవిష్యత్తును కాపాడుకోవడానికి మనం పౌరులుగా, కుటుంబాలుగా మరియు సంస్థలుగా కలిసి సమిష్టిగా పోరాడితేనే మత్తు రహిత సమాజాన్ని చూడగలమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు,మునిరాజా యాదవ్, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, బీమాల భాస్కర్, సయ్యద్ చాంద్ బాషా, మణి, భగత్, సంజాకుల మురళీకృష్ణ, బిజెపి నాయకుడు సుకుమార్, శివ, సులేమాన్, గగన్ యాదవ్, కృష్ణమూర్తి, అహ్మద్, రియాజ్, బాలయ్య పాల్గొన్నారు.

## 30 సంవత్సరాల తర్వాత ఒకటయ్యారు..

**- పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సుమారు 30 సంవత్సరాల ముందు పాఠశాలల్లో చేసిన అల్లర్లు, చిలిపి చేష్టలు తలుసుకుంటూ ఒకే వేదికపై సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు ఒకటయ్యారు. చదువులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. 1995-96 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెదురు కుప్పంలో గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో చదివిన సుమారు 50 మంది విద్యార్థులు కలుసుకున్నారు. చదువులు చెప్పిన అప్పటి గురువులను ఘనంగా సన్మానించి మెమోరియల్ పంపిణీ చేశారు. పాఠశాలకు వితరణగా వెయిటింగ్ మిషన్‌ను పంపిణీ చేశారు. మధ్యాహ్నం అందరూ కలిసి భోజనం చేసి వారి వారి స్థానాలకు వెళ్లడం పలువురిని కలిసి వేసిన సంఘటన కొసమెరుపు.



## మన్ కి బాత్ కార్యక్రమం వీక్షించిన కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆ పార్టీ కార్యాలయంలో నరేంద్ర మోదీ మనసులోని మాట మన్ కి బాత్ కార్యక్రమాన్ని కార్యకర్తలుతో వీక్షించడం జరిగింది. నరేంద్ర మోదీ దేశ ప్రధానమంత్రి అయిన నుంచి 2014 అక్టోబరు 3 వతేదీ నుంచి ఇప్పటికీ 123 ఎపిసోడ్ మన్ కి బాత్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని కోలా ఆనంద్ తెలిపారు. నరేంద్ర మోదీ మన్ కి బాత్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవంపై మోదీ ప్రశంసలు వెల్లడించారు. దేశ విదేశాల్లో యోగాను అద్భుతంగా నిర్వహించరాని ప్రత్యేకంగా వైజాగ్ లో 3 లక్షలు మందితో బ్రహ్మాండంగా జరిపారని మోదీ మన్ కీ బాత్ లో కితాబిచ్చారని కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్‌తో పాటు జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళా గారం సుబ్రమణ్యం రెడ్డి, తొట్టంబేడు మండలం అధ్యక్షులు వేదం కృష్ణయ్య, పట్టణ యువమోర్చా అధ్యక్షులు తానికొండ్ల భరత్ నాయుడు, పుణ్యం డిల్లీ రెడ్డి, నానీ, డిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.



## టాటా ఏసీ ఢీకొని వ్యక్తి మృతి

**- వేర్వేరు బాగాలైన తల- మొండెం**

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** టాటా ఏసీ- ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ద్విచక్రధారుడు అక్కడే మృతి చెందిన ఘటన ఎస్ఆర్ పురం మండలం చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి మర్రిపల్లి గ్రామం వద్ద ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రమేష్ (52) స్కూటర్ నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అతను మొండెం- తల వేరువేరుగా పడటం దిగ్భ్రాంతిని కలిగించింది. ఎస్సై సుమన్ సమాచారం మేరకు వెదురుకుప్ప మండలం, పొరకపల్లి గ్రామానికి చెందిన రమేష్-ఎస్ఆర్ పురం మండలం క్షీరసముద్రం గ్రామానికి అతని సమీప బంధువు మృతి చెందడంతో అంత్యక్రియలకు రావడం జరిగింది. ఈ క్రమంలో అంతిక్రియలు చూసుకొని తన స్వగ్రామానికి బయలుదేరుతూ తిరుగు ప్రయాణంలో మర్రిపల్లి గ్రామం వద్దకు చేరేసరికి, చిత్తూరు నుంచి వస్తున్న టాటా ఏసీ వాహనం అతని ఢీకొనింది. ఈ ఘటనలో రమేష్ అక్కడక్కడ మృతి చెందాడు. ఈ ఘటనలో రమేష్ తల మండెం వేరువేరు బాగాలయింది. ప్రమాద విషయాన్ని ఫోన్ ద్వారా సమీప బంధువులకు తెలియజేశాము. బంధువుల సమక్షంలో మృతి చెందిన రమేష్ మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం తరలించినట్లు ఎస్సై సుమన్ తెలిపారు.



## చంద్రగిరి ప్రముఖ న్యాయవాది జనసేన పార్టీలో చేరిక

**- స్వాగతించిన ఇన్చార్జ్ "దేవర మనోహర్"**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ మంచి జోష్ మీద ఉంది. కూటమి గెలుపుకు ప్రముఖ పాత్ర పోషించిన జనసేన పార్టీ పై ప్రజల్లో మరింత విశ్వాసం నిండింది. తమ నేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతుంది. పార్టీలో చేరికలు కూడా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతుంది. చంద్రగిరికి చెందిన ప్రముఖ న్యాయవాది నరేంద్ర కుమార్ రెడ్డి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దేవర మనోహర్ ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు దేవర మనోహర్. ఈ సందర్భంగా నరేంద్ర కూమార్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ సేవా దృక్పథం నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. చంద్రగిరిలో మొదట నుంచి పార్టీని తన భుజస్కంధాలపై మోస్తూ, గ్రామ, గ్రామంలో పర్యటిస్తూ కూటమి విజయంలో కీలక పాత్ర పోషించిన దేవర మనోహర్ కృషి అభినందనీయం అని కొనియాడారు. పార్టీ పటిష్టత కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.జనసేన పార్టీలో చేరిన నరేంద్ర కూమార్ రెడ్డిని దేవర మనోహర్ అభినందించారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సేవా దృక్పథం, రాష్ట్రాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషికి ఆకర్షితులై జనసేన పార్టీలోకి చేరికలు ఊపందుకోనున్నాయని దేవర మనోహర్ స్పష్టం చేశారు. నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన పార్టీలో చేరికలు ఆహ్వానించదగ్గ పరిణామం అని వెల్లడించారు. జన సైనికులను పవన్ కళ్యాణ్ ఎప్పుడూ విస్మరించరని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండించిన పలమనేరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా సభ్యులు పలమనేరు పట్టణంలోని చెన్నై బెంగళూరు జాతీయ రహదారి పైన క్లాక్ టవర్ వద్ద రోడ్డుపై ధర్నా నిరసన చేపట్టారు.హైదరాబాద్ లోని మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా మీడియా స్వేచ్ఛను హరిస్తూ బి.ఆర్.ఎస్ శ్రేణుల వ్యవహార శైలిని దుయ్య పట్టారు. దాడికి కారణమైన వ్యక్తులను శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పలమనేరు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రమేష్, ప్రింట్ మీడియా అధ్యక్షుడు శ్యామ్ కుమార్, ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టీవీ9 నాగరాజు, టీవీ5 శరత్, 10టీవీ బాబు, సివిఆర్ మోహన్, ఎన్. టీ.వీ భార్గవ్,6 టీవీ మహబూబ్, జీ తెలుగు హేమంత్, స్వతంత్ర టీ.వీ మస్తాన్, ఏ.బీ.ఎన్. పవన్, సుమన్ టీ.వీ గుణ,డి.డి న్యూస్ మస్తాన్,మహా న్యూస్ రిపోర్టర్ దేవేంద్ర, ప్రింట్ మీడియా అధ్యక్షుడు శ్యామ్, కార్యదర్శి దిలీప్, సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, త్యాగరాజులు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ తుడా చైర్మన్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జన్మదినం వేడుకలు శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. శ్రీకాళహస్తి మాజీ మండల అధ్యక్షులు రైతు విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వయ్యాల కృష్ణారెడ్డి జన్మదిన వడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి హృదయపూర్వక జన్మదినం శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వెంకటేష్ నాయుడు, సుధాకర్ రెడ్డి, నాగరాజా, రామ్మూర్తి, నారాయణ, రవి, అంకయ్య. శివరామరెడ్డి. రాజారెడ్డి, రమణ, తులసీరామ్, సుబ్రమణ్యం, వసంత్, చందు తదితరులు పాల్గొన్నారు.



## చిత్తూరులో బైక్ దొంగ అరెస్ట్... 5 బైకులు స్వాధీనం...

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలో ఏడాది నుంచి బైక్ దొంగతనాలకు పాల్పడిన వేలూరు నెహ్రూ నగర్ కు చెందిన రాజేష్ ను అరెస్టు చేసి, 5 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు వన్ టౌన్, టూ టౌన్ సీఐలు మహేశ్వర, నెట్టికంటయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ... నిందితుడిపై వేలూరులో ఒక కేసు ఉందన్నారు. సీసీ కెమెరా ఆధారంగా అతడిని పట్టుకున్నట్లు తెలిపారు. నగరంలో ప్రతి ఒక్కరూ దుకాణాలు, గృహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.అనంతరం ఈ దర్యాప్తులో పాల్గొన్న ఆఫీసర్స్, ఐడి పార్టీ సిబ్బందిని చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంత చందోలు, చిత్తూరు డిఎస్పీ సాయినాథ్ ప్రత్యకంగా అభినందించారు.









## ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచేసిన యాసిన్ షరీఫ్

**– ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి**

**పలమనేరు మేజర్‌న్యూస్:** తన నలభై ఏళ్ళ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో అంకిత భావంతో పనిచేసిన యాసిన్ షరీఫ్ తను పనిచేసిన చోటల్లా అందరి అభిమానాలు పొందారని గంగవరం ఎం ఈ ఓ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.గంగవరం మండలం బసవరాజపురం ఉర్దూ పాఠశాలలో పనిచేస్తూ నేడు పదవీ విరమణ చెందుతున్నారు.ఈ సందర్భంగా ఆదివారం పట్టణ మందలి జామియా ఫంక్షన్ హాల్ లో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వేణుగోపాల్ రెడ్డి ఇంకనూ మాట్లాడుతూ.....తనకు గత ముప్పై సంవత్సరాల నుండి ఉపాద్యాయులు యాసిన్ షరీఫ్ మంచిపరిచయస్తులన్నారు.పలమనేరు ఎం ఈ ఓ బాలసుందరం మాట్లాడుతూ.....యాసిన్ తన కుటుంబ సభ్యులందరినీ ఈ పదవీ విరమణ కార్యక్రమంలో భాగస్వాములు చేయడం,మాట్లాడించడం ఓ గొప్ప అనుభూతి కలిగించిందన్నారు. గంగవరం మరో ఎం ఈ ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ.....తనకు గురువుగా విద్యాబుద్ధులు నేర్పించిన యాసిన్ షరీఫ్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించడం విశేషమన్నారు.ఎస్టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ..... ఉద్యోగులు ప్రతి ఒక్కరికీ చివరి దశలో పదవీ విరమణ చెందుతారని అయితే ఉపాధ్యాయులుగా పనిచేసి ఎందరికో విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి వెలుగులు నింపుతున్న ఉపాద్యాయ వృత్తి గొప్పదన్నారు. కార్యక్రమంలో యాసిన్ బంధువులు మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రధానోపాధ్యాయులు,వివిధ హోదాలలో వున్న యాసిన్ శిష్యులు, పెద్ద సంఖ్యలో ఉపాద్యాయులు పాల్గొని యాసిన్ షరీఫ్ దంపతులను సత్కరించి ఆయన కుటుంబానికి ఆయురారోగ్యాలు కలగాలని, ఆయన శేష జీవితం సుఖశాంతులతో కొనసాగాలని కోరుకున్నారు.

## విజయవంతంగా ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠ శాల నందు సాయి మాత సేవ ట్రస్ట్ వారు నిర్వహించిన ఉచిత కంటి



వైద్య శిబిరం విజయవంతంగా ముగిసినట్టు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్య క్షులు జగదీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్ట్ తరఫున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం ఆలవాయితీగా వస్తుంద న్నారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు నిర్వహించిన వైద్య శిబిరా నికి ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని, శిబిరంలో పాల్గొన్న వారిని పరీక్షించిన శారద కంటి ఆసుపత్రి వైద్యులు 30 మందికి శస్త్ర చికిత్స అవసరమని గుర్తించినట్టు తెలిపారు. శస్త్ర చికిత్స కు ఎంపికైన వారికి సోమవారం నాడు బెంగళూరు నగరంలోని శారదా కంటి ఆసుపత్రి నందు ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శారదా కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బాబు, డాక్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** మండలంలోని పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981-82 నుండి1985-86 వరకు విద్యా భ్యాసం చేసిన ఆనాటి విద్యార్థులు అందరూ వివిధ ప్రాంతాలలో, వివిధ హోదాలలో జీవితాలను గడుపుతున్న ఆనాటి విద్యార్థులు, విద్య ను నేర్పిన ఆనాటి గురువులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కలసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. 45 ఏళ్ల తర్వాత ఒకరిని ఒకరు కలుసుకోవడం, గత స్మృతులను నెమరు వేసుకుని వారి వయస్సును కూడా మరిచిపోయి ఎంతో ఆప్యాయంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఇక్కడ ఎంతో ఉత్సాహంగా గడిపారు. 1981-82 నుండి1985-86 వరకు పదో తరగతి చదువుకున్న అప్పటి విద్యార్థు లందరూ తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో అపూర్వంగా కలుసుకున్నారు. ఆయా సమయాల్లో తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించుకున్నారు. తమకు బోధించి ఉపాధ్యాయులే కాకుండా, ఆయా సమయాల్లో చదువుకున్న విద్యార్థులు కూడా వివిధ వృత్తుల్లో స్థిరపడి, కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారు ఉండటం గమ నించదగ్గ అంశం. ఆ సమయంలో బోధించిన ఉపాధ్యాయులు జయ రాం రెడ్డి, మనీ, వనజ, శ్యామల పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అన్నదానానికి విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వరంగల్ వాస్తవ్యులు గుండా లలిత్ కేశవ్ దంపతులు 51 వేలు రూపాయలు. గుండా రామ్ శివ్ కేశవ్ దంపతులు దేవస్థానం శ్రీకాళహస్తీశ్వర స్వామి నిత్యాన్నదాన పథకంనకు 51 వేలు రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ మోహన్, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నో కోచింగ్.. ఓన్లీ క్యాష్ క్యాచింగ్!

## నీరుగారిన ప్రభుత్వ లక్ష్యం

- హరే శ్యామ్ డైరెక్షన్ లో అవినీతి అధికారులకు తాయిలాలు
- కూటమి పార్టీ ముఖ్యుల పర్యవేక్షణ లోపం
- ఆ కోచింగ్ నిర్వాహకులకు ఇద్దరు ఎమ్మెల్యేలు, ఓ మంత్రి చేయూత
- ఇది డీఎస్సీ కోచింగ్ పేరుతో ప్రభుత్వ ఖజానా లూటి

ఏపీ క్రైమ్, మేజర్ న్యూస్ :

తరగతులు జరగలేదు కోచింగ్ అసలే ఇవ్వలేదు, ఏదైతే ఆ డిఎస్సీ అభ్యర్థులు జరగకూడదని ఊహించారో అదే జరిగింది. విద్యాశాఖకు సంబంధించిన ఆ అవినీతి అధికారులు ఆశించినట్లే వారి వారి సొంత ఖజానాను నింపుకు న్నారు. ప్రభుత్వ లక్ష్యంను, ఉద్దేశాన్ని నీరుగార్చారు. అభ్యర్థులకు, పట్టభద్రులైన నిరుద్యోగ విద్యార్థులకు డీఎస్సీ కోచింగ్ ఇవ్వకుండానే ఇచ్చినట్లుగా ప్రభుత్వం ప్రకటించిన ఆ రూ. కోట్లు సొమ్మును ఎంచక్కా విద్యాశాఖలోని ఆ కొందరు ఉన్నతాధికారులతో చేతులు కలిపి అరే శ్యామ్ డైరెక్షన్ లో పంపకాలు వేసుకొని మరి పంచుకుతిన్న ఉదాంతం వెలుగులోకి వచ్చింది.

### సేమ్ రిపీట్ డీఎస్సీ అభ్యర్థులకు ఆ కోచింగ్ సెంటర్లు ఝునక్ ఝునక్, పాయల్ పాయల్

ఆ వివరాలను ఒకసారి పరిశీలిస్తే ఎస్సీ ఎస్టీ డీఎస్సీ అభ్యర్థులకు మెగా డీఎస్సీ శిక్షణ పేరుతో 2024 అక్టోబర్లో కొన్ని కోచింగ్ సెంటర్లను ఎంపిక చేశారు. ప్రభుత్వ లక్ష్యం ఉద్దేశం మంచిదే అయినప్పటికీ విద్యాశాఖలో ఉన్న కొన్ని అవినీతి తిమింగలాల కారణంగా ప్రభుత్వ సొమ్ము పక్కదారి పట్టింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 43 మంది కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే అన్ని అర్హతలు ఉన్న డీఎస్సీ కోచింగ్ సెంటర్ల నిర్వాహకులను పక్కనపెట్టి ఓ మూడు కోచింగ్ సెంటర్లకు మొదట ఎంపిక చేశారు. తర్వాత ఏం జరిగిందో ఏ మేరకు డబ్బులు చేతులు మారాయో తెలియదు కానీ మరో మూడు కోచింగ్ సెంటర్లను మొత్తానికి ఆరు కోచింగ్ సెంటర్లను ఎలాంటి అర్హత పరిగణలోకి తీసుకోకుండా ఇష్టం వచ్చినట్లు ఎంపిక చేశారు. అనుకున్నదే తడవుగా ఈ దొంగ బిల్లులకోసం ప్రైవేటు కోచింగ్ సెంటర్లు అందరినుండి గత వారమే కమీషన్ రూపంలో డబ్బులు సేకరించి ఈ కోచింగ్ సెంటర్లకు సహకరించిన ఆ అవినీతి అధికారులకు సినిమాలు, సీరియల్స్ తీసిన ఒక తిరుపతిలోని కోచింగ్ సెంటర్ డైరెక్టర్, విజయవాడ సమీపంలోని ఒక డైరెక్టర్లు మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ సిండికేట్ నడిపించినట్టు తెలిసింది.

### కొన్ని కోచింగ్ సెంటర్లలో మోసాలు

ఉదాహరణకు కాకినాడ సమీపంలోని ఒక కోచింగ్ సెంటర్ ఎపుడు ఒక డీఎస్సీ బ్యాచ్ కూడా నిర్వహించలేదు. అయిన సోషల్ వెల్ఫేర్ వారు ఈ కోచింగ్ సెంటర్ ను ఎంపిక చేశారు. అయితే వీరు ఒక్క క్లాసు కూడా నిర్వహించకుండా ఒక్కో అభ్యర్థికి రోజువారీగా 150 రూపాయలు ఇచ్చి హాజరు వేయించుకున్నారనీ సమాచారం.

### అదేవిధంగా :

అనంతపురం, తిరుపతిలో కోచింగ్ సెంటర్లు ఇంటెన్సివ్ బ్యాచ్ అని అడ్వర్టైజ్ మెంట్ చేసి అభ్యర్థులను చేర్చుకున్నారు. ఇందులో హాస్టల్ ఎగ్జామ్స్ మాత్రమే నిర్వహిస్తామని కేవలం హాస్టల్ మాత్రమే ఇచ్చారు. కర్నూలులో కేవలం 3 సబ్జెక్టులు క్లాసులు పెట్టీ మమ అని ప్రోగ్రామ్ పూర్తి అయినట్టు ప్రకటించారు. నెల్లూరు , చిత్తూరు ఇంకా చాలా కోచింగ్ సెంటర్లు డీఎస్సీ అభ్యర్థులకు ఇచ్చే ఫీజుతో గవర్నమెంట్ టీచర్లు అయినా ఫ్యాకల్టీ లతో దొంగగా క్లాసులు చెప్పిస్తాం అని వారికి సన్మానం చేయాలని కూడా అభ్యర్థుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది. మరికొన్ని కోచింగ్ సంస్థలు స్కూల్ అసిస్టెంట్లకు కోచింగ్ ఇవ్వకున్నా బిల్స్ పెట్టుకున్నారు. మరికొన్ని ఎస్జీటీ కూడా ఇవ్వకుండానే ఓన్లీ హాస్టల్ మాత్రమే కల్పించి పెట్టుకున్నారు మరి కొన్ని హాస్టళ్లలో అధికారుల పర్యవేక్షణలో భోజనమే సరిగ లేకున్నా కోచింగ్ ఇవ్వకుండా అడ్మిట్ కార్డు ఇస్తే 2000, కోచింగ్ రాకుండా ఉంటే 3000, హాస్టల్లో ఉంటే ఇంకో రేటు ఇలా కొన్ని కోచింగ్ సెంటర్లు అధికారులను సరిచేసుకున్నట్లు తెలిసింది.

ఇదే కాదు ఆన్లైన్ ఆఫ్లైన్ క్లాసెస్ అని తేడా లేకుండా అధికారులను రాజకీయ నాయకులు అడ్డం పెట్టుకొని సొమ్ము చేసుకున్నారు. ఇలా ఒక్కొక్క కోచింగ్ సెంటర్ ఒక్కొక్క రీతిలో 90 రోజుల కోచింగ్ అని 45 రోజులకే ముగించి తరగతులు సక్రమంగా నిర్వహించకుండానే 5000 మంది విద్యార్థులకు డబ్బు ఇచ్చి దొంగ బయోమెట్రిక్ అటెండెన్స్ వేయించుకున్నారని

### మొత్తం మోసమే...

ప్రభుత్వ కోచింగ్ కొరకు 6300 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు ఇందులో 10కి 3/4 వంతు మందికూడ క్లాసులకు వెళ్లలేదని సోషల్ వెల్ఫేర్ వారు తెలుపుతున్న ముఖ హాజరు నివేదికలో తెలుస్తుంది. ఇలా ఎందుకు హాజరు కావడం లేదనీ ఆ సంబంధిత అధికారులు పరిశీలిస్తే నాణ్యత లేదని అలాగే నోటిఫికేషన్ వచ్చాక టైం లేదని హాజరు అవ్వలేదనీ తెలిసింది. అయితే లేడికి లేచిందే పరుగు అన్నట్లుగా హాజరుతో నిమిత్తం లేకుండా మొత్తం అందరి పేరు మీద బిల్లులు కోచింగ్ సెంటర్లకు చెల్లించే ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ కోచింగ్ ద్వారా డీఎస్సీ అభ్యర్థులకు ఎలాంటి ఉపయోగం లేకున్నా బిల్లులు చెల్లింపుకు సిద్ధం కావడంపై డీఎస్సీ అభ్యర్థులు కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ప్రజాధనాన్ని దోచుకుంటున్న ఈ కోచింగ్ సెంటర్ల నిర్వాహకులపై వారికి సహకరిస్తున్న అధికారులపై ఏసీబీ విజిలెన్స్ విశిత పరిశీలన చేసేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ , ముఖ్య మంత్రివర్యులు చంద్రబాబు విచారణకు ఆదేశించి అవినీతికి పాల్పడుతున్న సంబంధిత కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్సీ అభ్యర్థులు ఏపీ ప్రజలు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలన

**తులసినాయనిపల్లి గ్రామం మోడల్ స్కూల్, దగ్గర ముఖ్యమంత్రి బహిరంగ సభలో పాల్గొంటారు**



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆయన పాల్గొనే కార్యక్రమాలు నిర్వహించనున్న ప్రదేశాలను ముందస్తు పర్యటన ఏర్పాట్లలో భాగంగా ఆదివారం కలెక్టర్ సుమిత్ కుమార్, కడా పీడీ వికాస్ మర్మత్ ఆర్డిఓ శ్రీనివాసరాజు ఏర్పాట్లు పనులను పరిశీలించారు. తుమ్మిశి పంచాయతీ దుంకుమానిపల్లె వద్ద హెలిప్యాడ్ ప్రాంతానికి వెళ్లి అక్కడ చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం తిమ్మరాజుపల్లె చేరుకుని, స్థానికులతోను, టీడీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో సమావేశమయ్యారు. బహిరంగ సభ ఏర్పాట్ల గురించి చర్చించారు. కుప్పం మండల సచివాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో వారివారి శాఖల పరిధిలో జరుగున్న అభివృద్ధి పనులపై సమగ్ర డీపీఆర్ తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తాసిల్దార్ శివయ్య ఎంపీడీవో కుమార్ మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు మండల పార్టీ అధ్యక్షు విశ్వనాథ నాయుడు క్లస్టర్ ఇంచార్జిలు విజయరామిరెడ్డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. రేపటి రోజు ముఖ్యమంత్రి పర్యటన సంబంధించిన కార్యక్రమాలపై అధికారికంగా ప్రకటన విడుదల కానున్నది.





## పాతాళ శ్వేత వారాహి దేవిగా భక్తులకు దర్శన భాగ్యం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలోని రాయల చెరువులో వెలసియున్న శ్రీశక్తి పీఠం నందు ఆదివారం వారాహీదేవి నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీశక్తి పీఠాదీశ్వరి మాతాజీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేకపూజలు, శ్రీరక్త పంచమీ వారాహీ దేవి హెూమాలు నిర్వహించారు. వారాహీ మహా పంచమి సందర్భంగా మృత్తికా పూజ నిర్వహించి భక్తులు అందరికీ మృత్తికను ప్రసాదం రూపంలో అందించడం జరిగినది. తిరుమల తిరుపతి దేవస్థానములు చైర్మన్ బి.ఆర్.నాయుడు దంపతులు, వారాహీ నవరాత్రులలో పీఠం సందర్శించి, పాతాళ శ్వేత వారాహీ దేవికి, పీఠం ప్రధాన దేవత మరకత శక్తి కాళీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగద్గురువులు, మాతాజీ వారి దివ్య ఆశీస్సులు పొందారు. నాల్గవ రోజు సుమారు 10000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీశక్తి పీఠం ఆలయ వ్యవస్థాపకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116